వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
VC NEWS
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
నిజామాబాద్ నవంబర్ 04 సోమవారం 2024
వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 106
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# "ఒట్టు పెట్టి" ప్రజలను "నట్టేట" ముంచారు.

- సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి.
- గత పదేండ్ల బిఆర్ఎస్ అఘాయిత్యాలు ఏనాటికీ మరువరు.
- పాదయాత్ర పేరుతో వచ్చే కేటీఆర్ కు "చీపుర్ల"తో స్వాగతం పలకాలి.
- కాంగ్రెస్, బిఆర్ఎస్ పై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఘాటు విమర్శలు.




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 3:**

ఎన్నికల సమయంలో దేవుళ్ళ మీద "ఒట్టు పెట్టి" అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను "నట్టేట" ముంచారు, సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి... గత పదేండ్ల బిఆర్ఎస్ అఘాయిత్యాలు ఏనాటికీ రాష్ట్ర ప్రజలు మరువరు... పాదయాత్ర పేరుతో వచ్చే కేటీఆర్ కు "చీపుర్ల"తో స్వాగతం పలకాలి.... అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఘాటు విమర్శలు చేశారు. బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ, బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ, మాయ మాటలు చెప్పడంలో కెసిఆర్ ను సిఎం రేవంత్ రెడ్డి మించిపోయారని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి ప్రజలను నమ్మించాడని అన్నారు. అధికారంలోకి వచ్చి 10 నెలలు గడుస్తున్నా హామీలు అమలు చేయకుండా, ప్రజలను నట్టేట ముంచి మాటలతో కాలయాపన చేస్తూన్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలు ఇచ్చారని, జాతీయ అధ్యక్షుడు ఖర్గే ఇటీవల చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అని అన్నారు. ఇప్పుడు సూక్తులు చెప్తున్న ఖర్గే అప్పుడు కాంగ్రెస్ మేనిఫెస్టో చదవలేదా అని ప్రశ్నించారు.

**కొనుగోలు కేంద్రాలు కూడా తెరవలేని దౌర్భాగ్యం.**

కాంగ్రెస్ మాటలు నమ్మి ఓట్లు వేసిన రైతులకు ప్రభుత్వం వంచనకు గురి చేసిందని ఎంపీ అరవింద్ అన్నారు. నేటికీ కొనుగోలు కేంద్రాలు కూడా తెరవలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉందని, ఫలితంగా ప్రైవేటుకు ధాన్యా న్ని అమ్ముకొని పెద్ద ఎత్తున రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 500 బోనస్ తప్పించుకోవడానికి కుట్రలు చేస్తున్న ప్రభుత్వం, అనేక కొర్రీలు పెడుతుందని ఎంపీ ధ్వజం ఎత్తారు. కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ నిజస్వరూపం తెలుసుకున్న ప్రజలు వచ్చే స్థానిక సం స్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**కేటీఆర్ పాదయాత్ర సిగ్గు చేటు.**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో విచ్చలవిడిగా అవినీతి, అక్రమాలు, దౌర్జాన్యాలతో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుందని ఎంపీ ఆరోపించారు. వారి హయాంలో రూ.2,600 కోట్లతో ప్రాజెక్టు పనులు చేపడతామని చెప్పి కనీసం సర్వే, డిజైన్ చేయకుండానే నిధులు మంజూరు చేశారన్నారు. ఇప్పుడేమో దానిపై పాదయాత్ర చేస్తాననడం సిగ్గు చేటన్నారు. పాదయాత్ర పేరుతో వచ్చే కేటీఆర్ కు చీపుర్లతో ప్రజలు స్వాగతం పలకాలనీ అన్నారు. ఎంఐఎం దేశానికి పట్టిన క్యాన్సర్ ఎంఐఎం దేశానికి పట్టిన క్యాన్సర్ అని ఎంపీ అర్వింద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంఐఎం కు భయపడి హైడ్రా నూ ఓల్డ్ సిటీలో అమలు చేసే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ తెచ్చిన వక్ఫ్ బోర్డు చట్టం ఎంతో ప్రమాదకరమైందని, ఇలాంటి చట్టాలను వెంటనే తొలగించాల్సిన అవసరం ఉందన్నారు.

## మమ్మల్ని జైల్లో వేస్తారా.. ఆలస్యం ఎందుకు?



హైదరాబాద్: విద్యుత్ కమిషన్ చైర్మన్ మదన్ బీ లోకూర్ ఎప్పుడు పని చేశారో తమకు తెలియదని.. విచారణ చేయకుండా నివేదిక ఎలా ఇస్తారంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. విద్యుత్ కమిషన్ విచారణ పూర్తి చేసినట్లు ప్రభుత్వం అధికారికంగా చెప్పిందని.. తమ వివరణ చైర్మన్ తీసుకోలేదన్నారు.కమిషన్ వేస్తున్నట్లు సీఎం రేవంత్ అసెంబ్లీలో ప్రకటించారు. కమిషన్ విచారణ పూర్తి అయితే అసెంబ్లీలో వివరాలు బయట పెట్టాలి. కేసీఆర్ ముందు చిల్లర వేషాలు వేయలేరు. మమ్మల్ని జైల్లో వేసే ఆలోచన వస్తే ఆలస్యం ఎందుకు?. మమ్మల్ని జైల్లో పెట్టడానికి భయపడుతున్నారా?" అంటూ జగదీష్‌రెడ్డి మండిపడ్డారు."విద్యుత్ కమిషన్ రిపోర్ట్ ఇస్తే ప్రజల ముందు పెట్టు. కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చినందుకు జైల్లో పెడతారా? నివేదికలో ఏమీ ఉండదని ముందే లీకులు ఇస్తున్నారు" అని జగదీష్‌రెడ్డి చెప్పారు.'



## నువ్వా.. నేనా?

**ట్రంప్, కమల మధ్య హెూరాహెూరీ.. రేపే ఎన్నికలు**
**ప్రపంచ దేశాల్లోనూ తీవ్ర ఉత్కంఠ**
**ఫలితాన్ని నిర్ణయించనున్న 7 రాష్ట్రాలు**

వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష ఎన్నిక పోరు తుది అంకానికి చేరుకుంది. నవంబర్ 5న జరిగే ఈ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరపున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, డెమోక్రటిక్ పార్టీ తరపున దేశ ఉపాధ్యక్షురాలు, భారత సంతతికి చెందిన కమలా హారిస్ బరిలో నిలిచారు. అమెరికా చరిత్రలో మునుపెన్నడూ లేనంతగా ఇద్దరు మధ్యా నువ్వా నేనా అన్నట్టుగా పోటీ నెలకొంది. శుక్రవారం ఇరువురు నేతలు విస్కాన్సిన్‌లో తుది ప్రచారం నిర్వహించడం విశేషం. ఈ ఇద్దరిలో ఎవరు విజేతగా నిలుస్తారో అని అటు అమెరికాతో పాటు ప్రపంచ దేశాలు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.

## జమ్ము కశ్మీర్‌లో భారీ ఉగ్రదాడి.. శ్రీనగర్ సండేమార్కెట్‌లో గ్రనేడ్లు విసిరిన ముష్కరులు



శ్రీనగర్: జమ్ము కశ్మీర్‌లో మళ్లీ ఉగ్రదాడి జరిగింది. ఆదివారం శ్రీనగర్ సండే మార్కెట్‌లోని టూరిస్ట్ సెంటర్ ఆఫీస్‌పై ఉగ్రవాదులు గ్రనేడ్‌లు విసిరారు. ఈ దాడిలో పది మందికి(12 మంది) పైగా తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరింత సమాచారం అందాల్సి ఉంది. శ్రీ నగర్ నగరానికి గుండెకాయగా చెప్పుకునే లాల్ చౌక్‌ను ఆనుకున్న రోడ్డులోనే సండే మార్కెట్ పేరిట వారాంతపు సంత నిర్వహిస్తారు. మార్కెట్ కారణంగా టీఆర్‌సీ

గ్రౌండ్‌లో విపరీతమైన జన రద్దీ నెలకొంది. ఇదే అదనుగా భావించిన ఉగ్రవాదులు మైదానంలోకి గ్రనేడ్లు విసిరినట్లు స్థానిక మీడియా చానెల్స్ కథనాలు ఇస్తున్నాయి. దాడి జరిగిన వెంటనే పారామిలిటరీ బలగాలు ఆ ప్రాంతాన్ని తమ స్వాధీనంలోకి తీసుకున్నాయి.

క్షతగాత్రుల్ని ఆస్పత్రులకు చేర్చాయి. ప్రస్తుతం అక్కడ ఉగ్రవాదుల కోసం గాలింపు కొనసాగుతోంది. లష్కరే తాయిబా గ్రూప్‌కు చెందిన టాప్ కమాండర్ ఒకరిని.. ఖన్యార్ ప్రాంతంలో భారత సైన్యం మట్టుపెట్టింది. ఆ మరుసటి రోజే ఈ దాడి జరగడం గమనార్హం.




## స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై ప్రత్యేక కమిషన్

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి న్యాయపరమైన చిక్కులు**

**తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.**

**ప్రభుత్వం కీలక నిర్ణయం**

**నేడు ఉత్తర్వుల జారీకి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు**

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర్ రాజనర్సింహా, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బి.వెంకటేశం తదితరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆదివారం రాత్రి సమావేశమయ్యారు. ప్రత్యేక కమిషన్ ఏర్పాటుపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో ఈ నెల 6వ తేదీ నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సర్వే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా.. న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు కోర్టు తీర్పులను తప్పకుండా అనుసరించాలని సీఎం అభిప్రాయపడ్డారు. అందరి అభిప్రాయాల మేరకు వెంటనే ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అందుకు సంబంధించిన ఉత్తర్వులను సోమవారమే (ఈ నెల 4) జారీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కులగణన, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో ఇటీవల హైకోర్టు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం సమీక్షించింది. ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవని, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలోనూ పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మాజీ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు.బహిరంగ విచారణ కార్యక్రమాల వాయిదావెనుకబడిన తరగతుల కమిషన్ నిర్వహిస్తున్న బహిరంగ విచారణ కార్యక్రమాలు వాయిదా పడ్డాయి. బీసీ సామాజిక ఆర్థిక కుల సర్వే కోసం ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ నియమించాలని నిర్ణయించిన నేపథ్యంలో విచారణ వాయిదా పడింది. ఇప్పటికే బీసీ కమిషన్‌కు కుల సర్వే చేసేందుకు ప్రత్యేక కమిషన్‌గా ప్రభుత్వం ఉత్తర్వులివ్వగా.. బీసీ కులగణన సర్వే బాధ్యత కూడా కమిషన్ తీసుకొంది. కాగా.. పూర్వ ఉమ్మడి జిల్లాలైన ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, వరంగల్‌లో బహిరంగ విచారణను పూర్తి చేసింది. మిగతా జిల్లాల్లో బహిరంగ విచారణ కార్యక్రమం

జరగాల్సి ఉంది. ప్రత్యేక కమిషన్‌ను వేస్తున్న నేపథ్యంలో బీసీ కమిషన్ సోమవారం సమావేశం కానుంది.

# రాష్ట్ర సెపక్ తక్రా ఉపాధ్యక్షులుగా గాధరి సంజీవ్ రెడ్డి.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 3:**

హైదరాబాద్ లోని ఫాతే మైదాన్ క్లబ్ లో అదివారం తెలంగాణ సెపక్ తక్రా అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల్లో నిజామాబాదు జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గాధరి సంజీవ్ రెడ్డిని రాష్ట్ర ఉపాధ్యక్షులు గా, అలాగే చామకురా భాగరెడ్డి కార్యవర్గ సభ్యులు గా ఎంపికయినాట్లు జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్షులు, నూడా చైర్మన్ కేశ వేణు ఒక్క ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గా సంజీవరెడ్డి, భాగరెడ్డి కార్యవర్గ సభ్యులు గా ఎంపిక పట్ల జిల్లా అధ్యక్షులు కేశ వేణు కార్యవర్గ సభ్యులు ల్యాబ్ గంగారెడ్డి, దీపిక, సతీష్ రెడ్డి, మీసాల ప్రశాంత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

# స్కాట్స్, గైడ్స్ పరీక్ష శిబిరానికి "సత్యశోధక్" విద్యార్థులు.



## అభినందించన పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య.

**వేగుచుక్క న్యూస్, సిరికొండ, నవంబర్ 3:**

హైదరాబాద్ లోని స్కాట్స్ మరియు గైడ్స్ ప్రధాన కేంద్రంలో జరిగే తృతీయ సోపాన్ పరీక్ష శిబిరానికి సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఆరుగురు స్కాట్స్ విద్యార్థులు ఎంపికయ్యారు. నాలుగు రోజుల పాటు జరిగే తృతీయ సోపాన్ పరీక్ష శిబిరంలో పాల్గొనే పాఠశాలకు చెందిన జి. అద్వైత్ రెడ్డి, బి. రిషి, ఎ. రమనీష్, బి. స్నేహిత్, యస్. సాత్విక్, కె. యువరాజ్ పటేల్ లను స్కాట్స్ మరియు గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె. సాల్మన్, ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య లు అభినందించారు. ఈ సందర్భంగా సాల్మన్ మాట్లాడుతూ, స్కాట్స్ మరియు గైడ్స్ ద్వారా విద్యార్థులకు చక్కని క్రమశిక్షణ, సేవభావం, ఉత్తమ వ్యక్తిత్వం అలవడుతుందని అన్నారు. తృతీయ సోపాన్ పరీక్ష స్కాట్స్ మరియు గైడ్స్ లో తొలిమెట్టు అని, ఉన్నత అర్హతలు, భవిష్యత్ చదువులకు దోహదపడుతుందన్నారు. విద్యార్థులు నేర్చుకున్న ప్రతి అంశాలను పరీక్ష శిబిరంలో నైపుణ్యంతో ప్రదర్శించి ఉత్తీర్ణత సాధించుటకు ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంగారెడ్డి, అనిల్, గైడ్ కెప్టెన్ వనిత తదితరులు పాల్గొన్నారు.



**వేగుచుక్క న్యూస్: కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని భిక్కనూరు మండల కేంద్రంలో ఉన్న బాలికల రెసిడెన్షియల్ వసతి గృహాన్ని ఆదివారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థినిలతో ముచ్చటించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.**

# స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి.

- ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి పిలుపు.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, నవంబర్ 3:**





వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని, అందుకు ఇప్పటి నుండే సిద్ధం కావాలని తమ శ్రేణులకు ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం భిక్కనూర్ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో కామారెడ్డి, రాజంపేట మండలాల కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంకా వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సంస్థాగతంగా బలంగా ఉంటేనే రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలవగలం అని అన్నారు. ప్రతి బీజేపీ నాయకుడు బూత్ అద్యక్షుడి నుండి జిల్లా స్థాయి నాయకుల వరకు అందరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనీ అన్నారు. నియోజకవర్గంలో వార్డు సభ్యుడి సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసి, జడ్పీ ఛైర్మెన్ వరకు అన్ని బీజేపీ నాయకులే గెలవాలనీ, అందుకు ఇప్పటి నుండి ప్రతి బీజేపీ కార్యకర్త క్షేత్ర స్థాయిలో పని చేయాలనీ అన్నారు.కార్యక్రమం అనంతరం కామారెడ్డి, రాజంపేట మండలాలకు చెందిన 22 మంది నాయకులకు బీజేపీ క్రియాశీల సభ్యత్వం వెంకట రమణ రెడ్డి అందజేశారు.

# కుల గణనలో బిసిలు తప్పనిసరిగా పాల్గొనాలి.

## బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 3:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుల గణనలో బిసి కులాల ప్రజలు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ పిలుపునిచ్చారు. నగరంలోని బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం బిసి కులాల ఫెడరేషన్ (బికెఎఫ్) నగర కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దండి వెంకట్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణనలో 139 బిసి కులాల ప్రజలు తమ తమ కులాల జనాభా లెక్కల వివరాలను ఇంటింటికీ వచ్చే ఎన్యుమరేటర్లకు ఇవ్వాలని కోరారు. బిసి కులాల జనాభా లెక్కల వివరాల ప్రకారం, బిసి కులాల ఆర్థిక, సామాజిక అంతరాలపై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన ఉంటుందని చెప్పారు.ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తే కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా బిసి కులాలు తమ జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత మాట్లాడుతూ, బిసి కులాల మహిళలకు రాజ్యాధికారంలో సమాన వాటా దక్కినప్పుడే బిసి కులాల మహిళల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. అనంతరం బిసి కులాల ఫెడరేషన్ ( బికెఎఫ్) నగర కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జన్నేపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఎనుగుల చంద్ర గౌడ్, ఉపాధ్యక్షులుగా మేకల స్వామి, ఆశం స్వాతి, డి.కిషోర్, ఈర్ల రాజేందర్, లక్ష్మి, సహాయ కార్యదర్శులుగా శంత బాయి, గంగా మణి, రేఖా తో పాటు మరో తొమ్మిదిని కమిటి సభ్యులును ఎన్నుకున్నారు.

# అయ్యప్ప ఆలయంలో మహా అన్నదానం.





**ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ.**

**అయ్యప్ప స్వాముల కోసం 80 రోజులపాటు కొనసాగింపు.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 3**

నగరంలోని అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప సేవ సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమాన్ని అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ గుప్త ఆదివారం ప్రారంభించారు. అయ్యప్ప స్వాముల కోసం 80 రోజులపాటు మహా అన్నదానం కొనసాగించనున్నారు. మొదటగా అయ్యప్ప స్వామికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వాములకు బిక్ష వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు, అయ్యప్ప మాల అంటేనే నిగ్రహానికి నిదర్శనం అని, కామ, క్రోధ, మదమత్సర్యాలను పంచెంద్రియలను అదుపులో పెట్టుకోవడం అన్నారు.ఇందూర్ నగరంలో ఉన్న అయ్యప్ప ఆలయాన్ని దర్శించుకుంటే శబరిలో ఉన్న అయ్యప్ప ఆలయాన్ని దర్శించుకున్న అనుభూతిని భక్తులు పొందుతారు అని అన్నారు. ఇందూర్ లో దాదాపు 30 ఏళ్ల నుండి మాల దరిస్తున్న గుండమయ్య లాంటి గురు స్వాములు ఉన్నారని, ఇందూర్ ఆలయ నిర్మాణానికి వారు ఎంతో కృషి చేశారన్నారు. జనవరి 20 వరకు మహాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ఇందూర్ అయ్యప్ప సేవ సమితి ట్రస్ట్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భక్తవత్సలం ఢిల్లీ, ట్రస్ట్ సభ్యులు సురేష్, ఆగమయ్యా, జగన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణపై మాల ఎమ్మెల్యేల కుట్రలు.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, నవంబర్ 3:**



**సిఎం చిత్తశుద్ధి నిరూపించుకోవాలి.**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ.**

ఎస్సీ వర్గీకరణ అమలును అడ్డుకునేందుకు మాల వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు కుట్రలు చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు స్వాగతిస్తూ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి, మాదిగలపై చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన మాదిగల ధర్మయుద్ధ మహాసభలో మంద కృష్ణ మాట్లాడారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత సాధించుకున్నప్పటికి, వర్గీకరణ అమలు కోసం మళ్లీ పోరాటం చేయాల్సి వస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీలోని మాల వర్గానికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలే వర్గీకరణ అమలు అడ్డుకునేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చినా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. నాడు అగ్రకులాలకు గాంధీ మద్దతుగా నిలిచారని, స్వాతంత్రం కోసం ఏనాడు ఆమరణ దీక్ష చేయలేదని సంచలన ఆరోపణలు చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం తన పోరాటాన్ని ఆపేందుకు ఎన్నో పదవుల ఆశ చూపినా లొంగలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ కోసం కమిషన్లు వేసి వాటి నిర్ణయాన్ని మాత్రం అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. వర్గీకరణపై ప్రభుత్వంతోనే తేల్చుకుంటామని, త్వరలోనే పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.